మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 22.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 197 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

శుక్రవారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 5-47. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 8-17 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: అశ్విని రాత్రి 9-36 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-42 నుంచి రాత్రి 7-16 వరకు. రాహుకాలం: ఉదయం 10-51 నుంచి పగలు 12-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-55 నుంచి ఉదయం 9-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-36 నుంచి పగలు 1-20 వరకు. అమృతకాలం: పగలు 2-33 నుంచి సాయంత్రం 4-07 వరకు.

# డామిట్.. కథ అడ్డం తిరిగింది!

తప్పుల తడకగా శ్వేతపత్రాలు

విపక్షం ముందు నవ్వుల పాలు



## బీఆర్‌ఎస్‌ను బోనులో నిలబెట్టబోయి కుడితిలో పడ్డ కాంగ్రెస్

- ప్రజల కండ్లముందున్న అభివృద్ధిని కనికట్టు చేసే యత్నం
- సాధికారిక గణాంకాలతో చాటిచెప్పిన బీఆర్‌ఎస్ నేతలు
- మూడు రోజులకే ముగిసిన తొలి అసెంబ్లీ ముచ్చట
- ఇట్లైతే మనకు కష్టమే అంటున్న కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): 'సీనియర్, ఆల్మైటీ బ్లెస్డ్.. పొలిటికల్ కెరీర్ ఏబీవీపీ నుంచి మొదలు పెట్టి టీఆర్‌ఎస్, టీడీపీ, కాంగ్రెస్ ఇలా అన్ని పార్టీల్లో పనిచేసి పరిణతితో మాట్లాడతారని అనుకున్నాం.. వాట్ ఏ ఇమ్మెచ్యూర్డ్ టాక్' అని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి గురువారం శాసనసభలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎక్కడి నుంచి పోటీచేయాలో చెప్పేందుకు తాము ఏ పార్టీకి › 2వ పేజీలో



### అన్ని పార్టీలు మారారు.. ఆ మాత్రం పరిణతి లేదా?

దేవుడి దయవల్ల సీఎం స్థానంలో ఉన్నారు. ఏబీవీపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఆరెస్సెస్‌లో పనిచేసిన రేవంత్ రెడ్డి చాలా హుందాగా వ్యవహరించాలి. ఎందుకంటే ఆయన అన్ని పార్టీలు మారారు. అంత అనుభవం ఉండి ఇలా మాట్లాడుతుంటే చాలా బాధగా ఉంది. జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం పోటీ పెట్టడం వల్లే కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్ ఓడిపోయారని రేవంత్ అంటున్నారు.. మరి దళితుడైన అంబేద్కర్‌ను ఓడించిందెవరు? రేవంత్‌రెడ్డి జవాబు చెప్పాలె. - అక్బరుద్దీన్

## విద్యుత్తు ప్లాంట్లపై న్యాయవిచారణ

- ఛత్తీస్‌గఢ్ కరెంట్ కొనుగోళ్లపై ఎంక్వైరీ
- 24 గంటల కరెంటుపై నిర్ధారణ కమిటీ
- విద్యుత్తుశాఖను స్కాన్ చేసి శ్వేతపత్రం
- విద్యుత్తు బకాయిలు చెల్లించని మొదటి మూడు స్థానాల్లో సిద్దిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ › 2
- హరీశ్‌రావు, కేసీఆర్, అక్బరుద్దీన్ బకాయిల బాధ్యత తీసుకోవాలి

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## అప్పులు తెచ్చినం.. సగం తీర్చేసినం

- విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేసినం
- దేశంలోనే తెలంగాణలో 24 గంటల కరెంట్
- విద్యుత్తు సంస్థలే అప్పలను తీరుస్తాయి
- అప్పలని భయపడితే ఇలా ఉండేదికాదు
- విద్యుత్తు ఒప్పందాలపై విచారణకు సిద్ధమే

› 3 అప్ప చేయకుంటే సంతోషం: జగదీశ్‌రెడ్డి

### కరెంటుపై కాంగ్రెస్ మంత్రుల తలోమాట 12..19..24

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 12 గంటల కరెంటు ఎన్నడూ ఇవ్వలే. సబ్‌స్టేషన్‌కు వెళ్లి లాగ్‌బుక్‌లు చూస్తే ఆ విషయం తెలుస్తుంది. -కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2022-23లో ఏప్రిల్-నవంబర్ మధ్య 19.22 గంటల కరెంటిచ్చినట్టు శ్వేత పత్రంలో చెప్పాం. -శ్రీధర్‌బాబు › 6

గత ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇచ్చిందని శ్వేతపత్రంలో మేమెక్కడా చెప్పలే. -భట్టి విక్రమార్క

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 77 | 85 | 155 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 107 | 177 |

Conditions Apply.

Issued in the interest of consumers




